ఎంపిక కాలేదు.. కారణం ఇదేనా?

క్యాంపస్ ఇంటర్వ్యూలో నా మిత్రుడు సెలెక్ట్ అయ్యాడు.. నేను కాలేదు. తనకంటే మెరుగ్గా చదువుతాను కానీ బాగా మాట్లాడలేను. నేను వెనకబడటానికి కారణం ఇదేనా? - శ్రీధర్

■ క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికవ్వకపోవడానికి కమ్యూనికేషన్ నైపుణ్యం లేకపోవడం అనేది ఒక కారణం మాత్రమే. విషయ పరిజ్ఞానం లేకుండా బాగా మాట్లాడినంత మాత్రాన ఉద్యోగాలు రావు. ఇంటర్వ్యూల్లో నియామక సంస్థలు మూడు విషయాలు చూస్తాయి. విషయ పరిజ్ఞానం, వ్యక్తిత్వం, భావప్రకటనా సామర్థ్యం. మీ స్నేహితుడి కంటే మీకు యూనివర్సిటీ పరీక్షల్లో ఎక్కువ మార్కులు వస్తూ ఉండొచ్చు. చాలా సందర్భాల్లో యూనివర్సిటీ పరీక్షల్లో వచ్చే మార్కులకూ, ఉద్యోగ ఇంటర్వ్యూ మార్కులకూ సంబంధం ఉండకపోవచ్చు. ఇంటర్వ్యూల్లో మీకు తెలిసిన విషయాన్ని ఎంత స్పష్టంగా చెప్పగల్గుతున్నారనేది గమనిస్తారు. కొన్నిసార్లు ప్రాథమిక అంశాల్ని అడిగినా, మరికొన్నిసార్లు నిజజీవిత సమస్య ఇచ్చి, దాన్ని ఎలా పరిష్కరిస్తారని అడుగుతారు. రకరకాల కారణాల వల్ల మీరు ఆ రోజు, ఆ ఇంటర్వ్యూలో విజయం సాధించలేకపోయి ఉండొచ్చు. అంతే తప్ప, మీరు పూర్తిగా వైఫల్యం చెందినట్లు కాదు. మీ ఉద్యోగ ప్రయత్నాల్లో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ఓ చిన్న భాగం మాత్రమే. ఇంకా చాలా కంపెనీలు మీ క్యాంపస్‌కి రావొచ్చు. విషయ పరిజ్ఞానం ఉన్నప్పటికీ దాన్ని సరిగ్గా వ్యక్తం చేయలేకపోతే, ఏ ఇంటర్వ్యూలోనైనా నెగ్గడం కష్టమే! బాగా మాట్లాడటం అనేది బ్రహ్మవిద్య కాదు. కొన్నిసార్లు ఒత్తిడి వల్ల కూడా తెలిసిన విషయాలు ఇంటర్వ్యూలో గుర్తుకు రాకపోవచ్చు. వీలున్నన్ని మాక్ ఇంటర్వ్యూలకు వెళ్ళి మీ లోపాలను తెలుసుకొని, మెరుగు పర్చుకోండి. మీకు ప్రస్తుతం కావాల్సింది మీ మీద మీకు నమ్మకం. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొంటూ, నిరంతర పరిశ్రమతో విజయం సాధించండి.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్,
కెరియర్ కౌన్సెలర్

అమెరికాలో డిప్లొమా.. ఆ దేశం ఖర్చుతో!

అమెరికా వెళ్లడం చాలామంది విద్యార్థుల కల. కానీ ఆ కల కూడా కనలేని పేదరికంలో ఉన్న విద్యార్థులు ఇంకా ఎందరో మన దేశంలో ఉన్నారు. వారికే గనుక నిజంగా అక్కడికి వెళ్లి చదువుకునే అవకాశం వస్తే? ఆశ్చర్యంగా ఉంది కదా..! ఆ కలను నిజం చేస్తోంది కెనడీ-లూగర్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్. దీని గురించి ఇంకా తెలుసుకుందామా..

యూఎస్ వెళ్లడానికి ఎంత ఖర్చవుతుందో, ఎంత కష్టమో అందరికీ తెలుసు. ప్రభుత్వ సంస్థల్లో చదివేవారు, ముఖ్యంగా పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ఖర్చు గురించి ఆలోచించే వెనకడుగేస్తారు. కానీ ఇటువంటి ఇబ్బందులు లేకుండా చిన్నవయసులోనే, అమెరికా దేశపు ఖర్చుతోనే ఏడాదిపాటు అక్కడ ఉండి చదువుకునే అవకాశం కల్పిస్తోందీ కార్యక్రమం. చాలా ఏళ్లుగా దీన్ని మన దేశంలో నిర్వహిస్తున్నారు. ఈ ఏడాదికి ఇప్పటికే పలువురు విద్యార్థులు ఇలా వెళ్లేందుకు ఎంపికయ్యి ప్రయాణానికి సిద్ధం అవుతున్నారు.

ఏంటిది?

కెనడీ - లూగర్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ ద్వారా అమెరికా కొన్ని దేశాల నుంచి కొందరు విద్యార్థులను ఆహ్వానించి తమ వద్ద ఉండి చదువుకునే అవకాశం కల్పిస్తోంది. మనదేశంలో పదోతరగతి దాటిన విద్యార్థులను వివిధ పరీక్షల ద్వారా ఎంపిక చేస్తోంది. అక్కడ చదువుకునే సమయంలో వారికి స్టైపెండ్ ఇవ్వడంతోపాటు తమ సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునే అవకాశం కల్పించి, వివిధ దేశాలతో సత్సంబంధాలు కలిగే ఉండేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనికోసం ఏటా మన దేశంలో నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు వివిధ దశల వారీగా ఉంటాయి. ఇప్పటివరకూ దీని ద్వారా 700 మంది విద్యార్థులు మన దేశం నుంచి అమెరికా వెళ్లి వచ్చారు.

అర్హత

దీనికి పోటీ పడే విద్యార్థులు 15 నుంచి 17.7 సంవత్సరాల మధ్య వయసు ఉండాలి. దరఖాస్తు సమయానికి 8, 9, 10, 11 తరగతుల్లో ఏదైనా చదువుతూ ఉండాలి. ఈ ఏడాది, గత రెండేళ్లలో కనీసం 60 శాతం మార్కులు సాధించాలి. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. 5 లక్షల్లోపు ఉంటూ విద్యార్థి ప్రొఫైల్ అమెరికా వెళ్లేందుకు జె-1 వీసా నిబంధనలకు లోబడి ఉండాలి. ముఖ్యంగా ఈ విద్యార్థులు ఏదైనా ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చదువుతూ ఉండాలి. వడపోత అనంతరం మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

అక్కడ ఏం చేయాలి?

- ఇలా ఎంపికైన విద్యార్థులు అక్కడ వీరికి కేటాయించిన కుటుంబం వద్ద ఉండి ఏడాదిపాటు డిప్లొమా కోర్సు చదువుకుంటారు.
- ఈ కార్యక్రమాన్ని ఆ దేశపు స్టేట్ బ్యూరో ఆఫ్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అఫైర్స్ వారు స్పాన్సర్ చేస్తున్నారు. స్థానికంగా ఉండే కోఆర్డినేటర్లు వీరిని, హోస్ట్ ఫ్యామిలీలను సమన్వయం చేస్తారు. సర్వం సమకూరుస్తారు.
- ఇలా వెళ్లిన విద్యార్థుల భద్రత కోసం రెండు దేశాల ఎంబసీలు పనిచేస్తాయి. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో కావాల్సిన సహాయం అందించడం, అవసరం అయితే వెంటనే ఖాళీ చేయించడం వంటి చర్యలు తీసుకుంటాయి. విద్యార్థులకు అక్కడున్నంత కాలం ఎటువంటి ఇబ్బందీ లేకుండా జాగ్రత్త వహిస్తాయి.

గొప్ప అవకాశం

2022 ఆగస్టులో వెళ్లి, 2023 జూన్ 12న తిరిగి వచ్చాను. విస్కాన్సిన్ స్టేట్ రాయోలా అనే పట్టణంలో ఉన్నాను. అక్కడ మార్షిస్ లిమ్ లాన్సన్ అనే పేరెంట్ వద్ద నన్ను ఉంచారు. ఏడాదిపాటు అక్కడ రాయో జూనియర్ అండ్ సీనియర్ హైస్కూల్‌లో మేజర్ వెటర్నరీ, మైనర్ అగ్రికల్చర్ సబ్జెక్టులతో డిప్లొమా చదివాను. అప్పుడు నాతోపాటు 38 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. అందరినీ వివిధ రాష్ట్రాల్లో ఉంచారు. నన్ను ఉంచిన కుటుంబం చాలా బాగా చూసుకుంది. ఆ దేశ ప్రభుత్వం నెలకు 200 డాలర్లు (సుమారు రూ.16,500) స్టైపెండ్ ఇచ్చేది. మా అవసరాలకు ఈ డబ్బు సరిపోయేది.

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలోని జి.కొత్తూరు అనే మారుమూల పల్లెటూరు మాది. ఇక్కడి నుంచి అక్కడి వరకూ వెళ్లడం చాలా గొప్ప అనుభూతిని ఇచ్చింది. కొత్తలో ఒక నెల ఇబ్బంది అనిపించింది. భాష అంతగా రాక, ఎలా ఉండాలో తెలియక కంగారు పడేవాడిని. తర్వాత అలవాటు అయిపోయింది. అక్కడి ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చదివించారు. అక్కడికి వెళ్లాక ఆ దేశం గురించి నేర్చుకోవడంతోపాటు మన సంస్కృతి, జీవన విధానం గురించి కూడా వారికి తెలియజెప్పే ప్రయత్నం చేయాలి. అందులో భాగంగా తరచూ అందరం కలుసుకుని కొంత సమయం మాట్లాడుకునేవాళ్లం. ఒకరి వంటకాలు ఒకరికి పరిచయం చేసుకునేవాళ్లం. మన పండగల విశిష్టత, ఎలా చేసుకుంటాం, అన్నీ వివరించాను. వారికి నేను చేసిన ఆమ్లెట్, పులిహోర అంటే చాలా నచ్చేది. ఇప్పుడు నాకు అంతర్జాతీయంగా చాలా మంది స్నేహితులయ్యారు. ఇప్పటికీ అందరూ మాట్లాడుతున్నారు. ప్రస్తుతం ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాను. డిగ్రీకి అక్కడికే వెళ్లాలి అనుకుంటున్నాను. అక్కడి యూనివర్సిటీల నుంచి స్కాలర్‌షిప్ అవకాశాలు వస్తున్నాయి. అక్కడ డిప్లొమాలో నాలుగు మిడ్ ఎగ్జామ్స్, రెండు సెమిస్టర్లలోనూ ఏ ప్లస్ గ్రేడ్ వచ్చింది. ఆనర్స్ బయాలజీ క్లాసు తీసుకున్నా. అక్కడా టాప్ గ్రేడ్ వచ్చింది. విద్యార్థులు బాగా చదివి ఇటువంటి అవకాశాలు అందిపుచ్చుకోవాలి.

- చిట్టిమూరి తేజ, అమెరికా వెళ్లి వచ్చిన విద్యార్థి.

త్వరలోనే వెళ్తున్నా..

దరఖాస్తు చేసుకున్నాక ఎంపిక ప్రక్రియలో భాగంగా మొదట నా గురించి తెలియజేస్తూ ఒక వ్యాసం రాశాను. ఆ దశ నుంచే విద్యార్థుల వడపోత మొదలవుతుంది. తర్వాత ప్రీ అప్లికేషన్ అని ఒక ఫామ్ ఇచ్చారు. దానిలో ఆరోగ్యానికి సంబంధించి, కుటుంబం గురించి పూర్తి వివరాలు రాయాలి. తర్వాత దశలో హైదరాబాద్ వెళ్లాను. అక్కడ అధికారులు ప్రతి విద్యార్థినీ వ్యక్తిగతంగా పరిశీలించారు. మొత్తం మూడు ఇంటర్వ్యూలు చేశారు. 'నీ గురించి చెప్పు, ఏం అవ్వాలి అనుకుంటున్నావు, కుటుంబం గురించి వివరించు' వంటి ప్రశ్నలు అడిగారు. అప్పుడే ఇంగ్లిష్ వ్యాకరణ పరీక్ష, పదిమందితో బృంద చర్చ నిర్వహించారు. ఆ తర్వాత తిరిగి వచ్చేశా. కొన్నాళ్లకు మళ్లీ హైదరాబాద్ పిలిచి మరిన్ని వివరాలు లోతుగా ప్రశ్నించారు. రెండోసారి కూడా ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్ జరిగింది. ఒక అంశం ఇచ్చి దాని గురించి అన్నికోణాల్లో చర్చించమని చెప్పారు. ఆ ప్రక్రియ తర్వాత తదుపరి దశ దరఖాస్తు పంపారు. కొన్ని మెడికల్ టెస్టులు చేయించి, ఆ దరఖాస్తు నింపి జతచేసి పంపాలి. అనంతరం తుది ఎంపిక జాబితా నిర్ణయించారు. ఎంపికయ్యాక దిల్లీలో 'ప్రీ డిపార్చర్ ఓరియంటేషన్' తరగతి చెప్పారు. అమెరికాలో ఉండే నిబంధనలు, మేం నడుచుకోవాల్సిన తీరు వివరించారు. రెండోసారి దిల్లీ తీసుకెళ్లి 'గేట్ వే ఓరియంటేషన్' నిర్వహించారు. మొదటిసారి అంతర్జాతీయ విమానం ఎక్కుతుండటం వల్ల ఎలా ఉంటుంది, ఏం చేయాలనేది నేర్పించారు. మొత్తం ఈ ప్రక్రియ అంతా పూర్తి కావడానికి ఏడాది పట్టింది. ఎంపీసీ ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో నాకు 410 మార్కులు వచ్చాయి. కంప్యూటర్ సైన్స్ సబ్జెక్ట్ అంటే చాలా ఇష్టం. అక్కడకు వెళ్లి అందులో డిప్లొమా చదువుతా.

- సింగంపల్లి జ్ఞానేశ్వరరావు, కాగిత, నక్కపల్లి మండలం, ప్రస్తుతం ఎంపికైన విద్యార్థి.

సన్నద్ధత ముఖ్యం

దరఖాస్తు ప్రక్రియ మొదలైన దగ్గర్నుంచి అన్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాం. ఇందుకు కావాల్సిన నిధులన్నీ నీతి ఆయోగ్ సమకూర్చింది. ఇప్పుడు వెళ్తున్న విద్యార్థులకు కూడా ఖర్చులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున చెక్కులు ఇప్పటికే అందాయి. కొన్ని ఆన్‌లైన్ పరీక్షలు, కొన్ని నేరుగా వెళ్లి రాయాలి. ఎంపికకు ఆంగ్ల భాషా పరిజ్ఞానం అవసరం, కనీసం అయినా తెలిసి ఉండాలి. మా విద్యార్థులకు ఈ పరీక్షల్లో నెగ్గేందుకు కావాల్సిన శిక్షణ అందించాం. దరఖాస్తు ప్రక్రియ జరిగిన ఏడాదిపాటు వారి అకడమిక్ తరగతులకు ఎక్కడా ఇబ్బంది కాకుండా చూసుకున్నాం. దరఖాస్తులు, పరిచయం చేసుకుంటూ రాసే వ్యాసాలు చాలా జాగ్రత్తగా రాయాలి. ఎంపిక అంతా అక్కడి నుంచే మొదలవుతుంది. సాధారణంగా ఏటా జూన్ - జులై నెలల్లో నోటిఫికేషన్ వస్తుంది. ఏ ప్రభుత్వ పాఠశాల లేదా కళాశాల నుంచైనా విద్యార్థులు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. దీని వల్ల పిల్లలకు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మా విద్యార్థులు చాలామంది మంచి భాషానైపుణ్యాలు, మెరుగైన వ్యక్తిత్వంతో తిరిగొచ్చారు. పేదింటి పిల్లలకు ఇంత మంచి అవకాశం రావడం పెద్ద విషయం. ఈ సర్టిఫికేషన్‌తో గొప్ప కెరియర్‌ను అందుకోగలరు.

- సంబాన రూపవతి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త

సహకారం: రొక్కం కృష్ణారావు, న్యూస్‌టుడే- ఆరిలోవ

సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్‌లో కొలువులు

ప్రభుత్వ మినీరత్న సంస్థ.. సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ 153 పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఉద్యోగాన్ని అనుసరించి ఇంజినీరింగ్ డిగ్రీ, బీఎస్సీ, బీకామ్, బీఏ, సీఏ, పీజీ పాసైనవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

పోస్టును బట్టి ఆన్‌లైన్ టెస్టును వేర్వేరుగా నిర్వహిస్తారు. ప్రతి తప్పు సమాధానానికీ.. ఆ ప్రశ్నకు కేటాయించిన మార్కుల్లో నుంచి నాలుగో వంతు తగ్గిస్తారు. మొత్తం 153 పోస్టుల్లో.. అసిస్టెంట్ ఇంజినీర్ (సివిల్) 18, అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్)-5, అకౌంటెంట్-24, సూపరింటెండెంట్ (జనరల్)-11, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్-81, సూపరింటెండెంట్ (జనరల్)-ఎస్ఆర్‌డీ (ఎన్‌ఈ)-2, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ - ఎస్ఆర్‌డీ (ఎన్‌ఈ)-10, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్-ఎస్ఆర్‌డీ (లడఖ్ యూటీ)-2 పోస్టులు ఉన్నాయి.

అభ్యర్థుల వయసు 24.09.2023 నాటికి జేటీఏ పోస్టులకు 28 సంవత్సరాలు, మిగతా ఉద్యోగాలకు 30 ఏళ్లు మించకూడదు. గరిష్ఠ వయసులో ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీ (ఎన్‌సీఎల్) లకు మూడేళ్లు, పీడబ్ల్యూడీలకు పదేళ్లు, ఎక్స్-సర్వీస్‌మెన్‌కు ఐదేళ్ల సడలింపు ఉంటుంది.

అకౌంటెంట్ పోస్టుకు మాత్రం మూడేళ్ల ఉద్యోగానుభవం ఉండాలి. మిగతా వాటికి అవసరం లేదు. అన్ని పోస్టులకూ కంప్యూటర్ నాలెడ్జ్‌ను అదనపు అర్హతగా పరిగణిస్తారు. దరఖాస్తు ఫీజు యూఆర్, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ పురుష అభ్యర్థులకు రూ.1250. ఎస్సీ, ఎస్టీ, మహిళలు, పీహెచ్, ఎక్స్-సర్వీస్ మెన్ అభ్యర్థులకు రూ.400.

అసిస్టెంట్ ఇంజినీర్ (సివిల్)/ (ఎలక్ట్రికల్): ఈ పోస్టుకు నిర్వహించే ఆన్‌లైన్ పరీక్షలో 145 ప్రశ్నలు 200 మార్కులకు ఉంటాయి. రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ 20 ప్రశ్నలకు 20 మార్కులు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ 25 ప్రశ్నలకు 25 మార్కులు. డేటా ఎనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రెటేషన్ అండ్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 25 ప్రశ్నలకు 25 మార్కులు. జనరల్ అవేర్‌నెస్ 20 ప్రశ్నలకు 20 మార్కులు. ప్రొఫెషనల్ నాలెడ్జ్ 55 ప్రశ్నలకు 110 మార్కులు. పరీక్ష వ్యవధి రెండున్నర గంటలు. ప్రశ్నపత్రం హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఉంటుంది.

అకౌంటెంట్: ఆన్‌లైన్ పరీక్షలో 200 ప్రశ్నలు 200 మార్కులకు ఉంటాయి. రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ 40 ప్రశ్నలకు 40 మార్కులు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ 35 ప్రశ్నలకు 35 మార్కులు. డేటా ఎనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రెటేషన్ అండ్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 40 ప్రశ్నలకు, 40 మార్కులు. జనరల్ అవేర్‌నెస్ 20 ప్రశ్నలకు 20 మార్కులు. ప్రొఫెషనల్ నాలెడ్జ్ 65 ప్రశ్నలకు 65 మార్కులు. పరీక్ష వ్యవధి 3 గంటలు.

సూపరింటెండెంట్ (జనరల్): ఆన్‌లైన్ పరీక్షలో 200 ప్రశ్నలకు 200 మార్కులు ఉంటాయి. రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ 50 ప్రశ్నలకు 50 మార్కులు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ 50 ప్రశ్నలకు 50 మార్కులు. డేటా ఎనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రెటేషన్ అండ్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 50 ప్రశ్నలకు 50 మార్కులు, జనరల్ అవేర్‌నెస్ 50 ప్రశ్నలకు 50 మార్కులు. ప్రశ్నపత్రం హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఉంటుంది. వ్యవధి రెండున్నర గంటలు.

జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్: ఆన్‌లైన్ పరీక్షలో 200 ప్రశ్నలకు 200 మార్కులు ఉంటాయి. రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ 40 ప్రశ్నలకు 40 మార్కులు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ 35 ప్రశ్నలకు 35 మార్కులు. డేటా ఎనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రెటేషన్ అండ్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 40 ప్రశ్నలకు 40 మార్కులు, జనరల్ అవేర్‌నెస్ 20 ప్రశ్నలకు 20 మార్కులు, ప్రొఫెషనల్ నాలెడ్జ్ 65 ప్రశ్నలకు 65 మార్కులు. ప్రశ్నపత్రం హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండున్నర గంటలు.

దరఖాస్తుకు చివరి తేదీ: 24.09.2023
వెబ్‌సైట్: http://www.cewacor.nic.in/

సన్నద్ధత సంగతి?

ఆన్‌లైన్ పరీక్షలో ప్రొఫెషనల్ నాలెడ్జ్‌కు సంబంధించిన ప్రశ్నలకే ఎక్కువ మార్కులు కేటాయించారు. సంబంధిత విభాగాలకు చెందిన సబ్జెక్టుల నుంచే ప్రశ్నలు ఇస్తారు. సిలబస్ వివరాలను వెబ్‌సైట్‌లో వెల్లడించారు. వాటి ప్రకారం సన్నద్ధమైతే ఈ విభాగంలో ఎక్కువ మార్కులు సంపాదించొచ్చు.

- ఇంజినీరింగ్ లేదా ఇతర డిగ్రీల్లోని సబ్జెక్టులను ఇప్పటికే చదివి ఉంటారు. వాటిని జాగ్రత్తగా పునశ్చరణ చేస్తూ పట్టు సాధించాలి.
- సబ్జెక్టులపరంగా ముఖ్యాంశాలను నోట్‌పుస్తకంలో రాసుకుని చదువుకుంటే సమయం వృథా కాదు.
- రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, డేటా ఎనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రెటేషన్ అండ్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, జనరల్ అవేర్‌నెస్‌కు సంబంధించి.. వివిధ పోటీ పరీక్షల పాత ప్రశ్నపత్రాలను సాధన చేయొచ్చు.
- బ్యాంక్, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ.. లాంటి ఇతర పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలూ సన్నద్ధతకు తోడ్పడతాయి.
- పరీక్ష కాలవ్యవధిని దృష్టిలో ఉంచుకుని.. ఆ నిర్ణీత సమయంలోపలే అన్ని ప్రశ్నలకూ సమాధానాలు రాయగలగాలి.

ఇంటర్న్‌షిప్‌లు

విజయవాడలో

ప్రాజెక్ట్ అండ్ టీచింగ్
సంస్థ: బీడీపీఎస్
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 30
అర్హతలు: ప్రాజెక్ట్ అండ్ టీచింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/0e4f68

గ్రాఫిక్ డిజైన్ అండ్ వీడియో ఎడిటింగ్
సంస్థ: సక్సీడో స్టైపెండ్: నెలకు రూ.5,000-15,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 30
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, కేన్వా నైపుణ్యాలు
internshala.com/i/633e28

వరంగల్‌లో

బిజినెస్ డెవలప్‌మెంట్
సంస్థ: హెలియోస్ సాఫ్ట్ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.3,000-8,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 30
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడం, ఎంఎస్-ఎక్సెల్, సోషల్ మీడియా మార్కెటింగ్
internshala.com/i/0da8ba

వర్క్ ఫ్రమ్ హోమ్

యూఐ/యూఎక్స్ డిజైన్
సంస్థ: కుటుంబ్ అస్పిరేషన్
స్టైపెండ్: నెలకు రూ.1,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 8
అర్హతలు: కలర్ థియరీ ఆఫ్ డిజైనర్స్, డిజైన్ థింకింగ్, ఫిగ్మా, రెస్పాన్సివ్ డిజైన్ నైపుణ్యాలు
internshala.com/i/5099ea

ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్
సంస్థ: బ్రిహత్ ఇన్ఫోటెక్
స్టైపెండ్: నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 8
అర్హతలు: బిజినెస్ ఎనాలిసిస్, ఇంగ్లిష్ మాట్లాడటం, నెక్స్ట్.జేఎస్, నోడ్.జేఎస్, ప్రొడక్ట్ లైఫ్‌స్టైల్, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
internshala.com/i/3fdb63

ప్రభుత్వ ఉద్యోగాలు

బెల్-ఘజియాబాద్‌లో 95 పోస్టులు

ఘజియాబాద్‌లోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్) 95 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: ట్రెయినీ ఆఫీసర్, ట్రెయినీ ఇంజినీర్, ప్రాజెక్ట్ ఇంజినీర్
విభాగాలు: మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్స్ తదితరాలు.
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో గ్రాడ్యుయేషన్/ బీఈ/ బీటెక్/ బీఎస్సీ/ ఎంబీఏ/ ఎంఎస్‌డబ్ల్యూ/ పీజీ డిగ్రీ/ పీజీ డిప్లొమా. **అనుభవం:** 2 ఏళ్ల పని అనుభవం ఉండాలి. **వయసు:** 28-32 ఏళ్లు ఉండాలి. **ఎంపిక:** రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు ఫీజు: 1. ట్రెయినీ ఇంజినీర్:** రూ.150. **2. ప్రాజెక్ట్ ఇంజినీర్:** రూ.400.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 07.09.2023.
వెబ్‌సైట్: https://bel-india.in/

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు

తెలంగాణ వైద్యవిధాన పరిషత్, హైదరాబాద్ జిల్లా కార్యాలయం ఒప్పంద ప్రాతిపదికన హైదరాబాద్ జిల్లాలోని టీవీవీపీ హాస్పిటల్స్‌లో 69 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
స్పెషాలిటీ: ఓబీ అండ్ జీ, అనస్థీషియా, పీడియాట్రిక్స్, రేడియాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, జనరల్ సర్జరీ, పాథాలజీ.
అర్హత: సంబంధిత స్పెషాలిటీలో మెడికల్ పీజీ/ డీఎన్‌బీ/ డిప్లొమా.
వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
ఎంపిక: పీజీ/ డీఎన్‌బీ/ డిప్లొమా మార్కులు, ఉత్తీర్ణత సాధించిన సంవత్సరం ఆధారంగా.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'ప్రోగ్రామ్ ఆఫీసర్, హైదరాబాద్, నాలుగో అంతస్తు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఖైరతాబాద్' చిరునామాకు పంపించాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 06-09-2023.
వెబ్‌సైట్: https://hyderabad.telangana.gov.in/

ఎయిమ్స్ రిషికేశ్‌లో సీనియర్ రెసిడెంట్‌లు

రిషికేశ్ (ఉత్తరాఖండ్)లోని ఎయిమ్స్ కింది విభాగాల్లో 49 సీనియర్ రెసిడెంట్ (నాన్-అకడమిక్) పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
విభాగాలు: అనస్థీషియాలజీ, అనాటమీ, బయోకెమిస్ట్రీ, ఈఎన్‌టీ, ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, మైక్రోబయాలజీ, న్యూక్లియర్ మెడిసిన్, ఆప్తాల్మాలజీ, పాథాలజీ/ ల్యాబ్ మెడిసిన్ తదితరాలు.
అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, డీఎన్‌బీ, డీఎం, ఎంసీహెచ్. **వయసు:** 45 సంవత్సరాలు మించకూడదు.
దరఖాస్తు రుసుము: యూఆర్, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ అభ్యర్థులకు రూ.1,200. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు రూ.500. దివ్యాంగ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 06.09.2023. **వెబ్‌సైట్:** https://aiimsnagpur.edu.in/

నోటిఫికేషన్స్

ఎంఈసీఎల్-నాగ్‌పుర్‌లో నాన్ ఎగ్జిక్యూటివ్‌లు

నాగ్‌పుర్‌లోని మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఈసీఎల్) ఆధ్వర్యంలో ఉన్న మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ కన్సల్టెన్సీ లిమిటెడ్ 53 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అకౌంటెంట్, హిందీ ట్రాన్స్‌లేటర్, టెక్నీషియన్, అసిస్టెంట్, ఎలక్ట్రీషియన్.
విభాగాలు: హిందీ, హెచ్ఆర్, అకౌంట్స్, మెటీరియల్స్, ల్యాబొరేటరీ, సాంప్లింగ్ తదితరాలు.
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో మెట్రిక్యులేషన్/ ఐటీఐ/ బీఎస్సీ/ బీఏ/ బీకాం/ బీబీఏ/బీబీఎం/బీఎస్‌డబ్ల్యూ/ గ్రాడ్యుయేషన్/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ/ పీజీ. **అనుభవం:** కనీసం 3 ఏళ్ల పని అనుభవం ఉండాలి. **వయసు:** 30 ఏళ్లు ఉండాలి. **ఎంపిక:** షార్ట్‌లిస్టింగ్, రాతపరీక్ష, స్కిల్‌టెస్ట్/ ట్రేడ్ టెస్ట్ ఆధారంగా. **దరఖాస్తు ఫీజు:** రూ.100.

41 ఎగ్జిక్యూటివ్ ఖాళీలు

ఎంఈసీఎల్ ఆధ్వర్యంలో ఉన్న మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ కన్సల్టెన్సీ లి